వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# పర్యావరణ - పరిరక్షణ మనందరి బాధ్యత

బద్వేలు లీగల్, జూన్ 05 ప్రభాతవార్త : మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, బద్వేలు వారి అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవమును పురస్కరించుకొని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.గాయత్రి అధ్యక్షతన బుధవారం మండల లీగల్ సర్వీస్ అథారిటీ మరియు బద్వేలు బార్ అసోసియేషన్ మరియు అటవీ సిబ్బంది మొదలగు వారు మొక్కలు నాటే కార్యక్రమమును నిర్వహించారు.




4 లో

## మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు ఘన స్వాగతం



# టీడీపీ చారిత్రాత్మక విజయం

## - రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రామాపురం, జూన్ 5, ప్రభాతవార్త: జూన్ 4న జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో టీడీపీ కూటమి రాష్ట్ర వ్యాప్తంగా చారిత్రాత్మకమని రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డిలు అన్నారు. రాముాపురంలోని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి స్వగృహంలో బుధవారం ఆయన నాయకులు, కార్యకర్తలతో విజయోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డిని చిత్తశుద్ధిగా ఓడించి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఫలితాలు సాధించడం చాలా సంతోషమన్నారు. రాష్ట్రంలో అరాచకాలు, అక్రమాలు మితిమీరిపోతుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని దానికి నిదర్శనం ప్రజలు ఇచ్చిన తీర్పు అన్నారు సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాలకు అభివృద్ధి చేస్తారన్నారు. అనంతరం చిట్లూరు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న గాలివీటి సురేందర్‌రెడ్డిని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్‌రెడ్డి, శివారెడ్డి, సరస్వతి పల్లి, సర్పంచ్ మున్నీర్ బాషా, రేఖ బ్రదర్స్ చంద్రశేఖర్‌రెడ్డి, కదిరప్ప నాయుడు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# వరదకు అభినందనల వెల్లువ

## ఉదయం నుండే కామనూరుకు చేరుకున్న అభిమానులు

ప్రొద్దుటూరు, జూన్ 05, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా విజయం సాధించిన నంద్యాల వరదరాజుల రెడ్డిని అభినందించేందుకు బుధవారం ఉదయం నుండేఆయన స్వగ్రామమైన కామనూరుకు చేరుకున్న పలువురు అభిమానులు, నాయకులు, టీడీపీ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. సుమారు 27వేల ఓట్ల మెజార్టీతోవరదరాజుల రెడ్డి గెలవడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అనంతరం నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రొద్దుటూరులోని తనకార్యాలయానికి చేరకున్న వెంటనే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలదండలతో ముంచెత్తుతూ వరద నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలుచేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని అభినందించిన వారిలో బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్, తెలుగుదేశం నాయకులుతోట మహేశ్వర్ రెడ్డి, చౌటపల్లి లక్ష్మిరెడ్డి, మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డి, మహిళా నేత భోగాల లక్ష్మినారాయణమ్మ, గౌతమి మహిళా కళాశాల అధినేత నాగూర్ బాషా, దూదేకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిడాల దస్తగిరి మరియు వేలాదిమంది కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా రసూల్ గౌస్, వంగళ నారాయణరెడ్డిఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి పెద్దాయనకు శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు. అలాగే వరద గెలుపుకు అహర్నిశలు శ్రమించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శినంద్యాల కొండారెడ్డికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.



## ప్రజా సంక్షేమమే తన ధ్యేయం షాజహాన్‌బాషా

మదనపల్లె, జూన్ 5 ప్రభాతవార్త :
ప్రజా సంక్షేమమే తన ధ్యేయమంటూ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన షాజహాన్ బాషా తెలిపారు. బుధవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా తన గెలుపుకు సహకరించిన జనసేన, బిజెపి, టిడిపి కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరికి అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో భూ కబ్జాలకు పాల్పడుతున్న వారి భరతం పడుతానన్నారు. ఇప్పటికే కబ్జాదారుల గురించి సేకరించానన్నారు. అంతేకాకుండా గంజాయి మత్తు పదార్థాల విక్రయదారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వైకాపా అరాచక ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. తమ అధినేత నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు.



# కడప లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేశాం

## కడపను అన్ని విదాల అభివృద్ధి చేస్తాం
## కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి,
## పార్లమెంటు అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసులరెడ్డి

లక్కిరెడ్డిపల్లె, జూన్ 5, ప్రభాతవార్త:
సంవత్సరాల తరువాత కడప నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేశామరి ఇక నుంచి కడప నియోజకవర్గాన్ని అన్ని విదాల అభివృద్ధి చేస్తామని కడప ఎమ్మెల్యే ఆర్ మాధవిరెడ్డి, కడప పార్లమెంటు అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసులరెడ్డిల పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లెలోని మాజి మంత్రి ఆర్ రాజగోపాల్ రెడ్డి ఘాట్ వద్ద శ్రీనివాసులరెడ్డి కుటుంభం సభ్యులు ఘనంగా నివాళిలు అర్పించారు. అనంతరం శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహజంచారు. కడియాల క్రిష్ణమూర్తి కుమారుడు వెంకట ప్రసాధు పేదలకోసం నిర్మిస్తున్న కళ్యాణమండపానికి విరాళం అందజేశారు. దేవుని సన్నిదిలో పేదల కోసం నిర్మిస్తున్న కళ్యాణ మండపం మంచి వేగంతో కిందికి దించామన్నారు. రాష్ట్రంలో వైసీపీ అరాచకపాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. ఇది ప్రజాస్వామ్యం దేశం ప్రజలు అనుకుంటే దేనినైనా సాదించగలరని వారు అన్నారు. 2024 ఎన్నికలు జగన్మోహన్ రెడ్డికి ఇది గుణపాటమన్నారు. మాజి మంత్రి రాజగోపాలరెడ్డి 1960 నుంచి లక్కిరెడ్డిపల్లె నుంచి పోటీచేసి ఎన్నొసార్లు ఘన విజయాలు సాధించి రాష్ట్రంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి రాజగోపాల్రెడ్డిని కొనియాడారు. కడప జిల్లాలో 7 అసెంబ్లీ స్థానాలుకడప గెలవడం ఒకెత్తు అయితే తెలుగుదేశం పార్టీ జెండాను కడప నగరంలో ఎగురవేసి చంద్రబాబు నాయుడు గారికి ఒక బహుమతిగా ఇచ్చామన్నారు. గతంలో కడప ఎమ్మెల్యేను గుర్తించడం చాల తక్కువ కడప నియాజకవర్గంలో గెలిసింది జగన్మోహ్నానెడ్డి మీద వారు అన్నారు. కడపలో జగన్మోహన్రెడ్డిని ఓడించింది తెలుగుదేశం పార్టీ, మా అడ్డా, మాకోటా అనుకున్న కోటను బద్దలుకొట్టింది తెలుగుదేశం పార్టీ.



# ప్రజా సమస్యలపై ప్రజల గొంతుకనై ప్రశ్నిస్తా

## - మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా

కడప కార్పొరేషన్, జూన్ 5, ప్రభాతవార్త: ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసా వహిస్తామని, అధికారంలో ఉన్నా, లేకపోయినా బాధ్యతగా పని చేస్తామని ప్రజా సమస్యల కోసం పాటుపడతానని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా అన్నారు. బుధవారం కడప తన క్యాంప్ కార్యాలయంలో పాత్రికేయులతో అంజాద్ బాషా మాట్లాడుతూ దశాబ్దాలుగా వెనకబడిన కడపను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేశామని తెలిపారు. రూ.2వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబు కడప జిల్లాపై వివక్ష చూపారన్నారు. అభివృద్ధి కోసం ఎన్నో సార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. ఎలాంటి తప్పు చెయ్యని మా నేత జగన్‌ను 18 నెలలు జైల్లో పెట్టారని అయినా అదరని బెదరని నేత జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఇద్దరితో ప్రారంభమైన వైసీపీ అతి పెద్ద పార్టీగా అవతరించిందని గుర్తు చేశారు. 2005లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని, కార్పొరేటర్ స్థాయి నుంచి జగన్ అవకాశం ఇస్తే ఎమ్మెల్యేగా గెలిచానని ప్రజలు గుండెల్లో పెట్టుకొని రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామచంద్ర, నాయకులు పులి సునీల్‌కుమార్, సుబ్బారెడ్డి, షఫీ, మల్లీ, మల్లికార్జున, త్యాగరాజు, వినోద్‌కుమార్, ఆరీఫుల్లా, బాలస్వామి, సుబ్బరాయుడు, బండి ప్రసాద్, జాషువా, రామకృష్ణారెడ్డి, దత్తసాయి, వెంట సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి పాల్గొన్నారు.



# ప్రజల నమ్మకాన్ని నిలుపుకుంటా

## - కమలాపురం నియోజకవర్గం అభివృద్ధి తమ లక్ష్యం
## - ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి

కడప వైద్యవిభాగం, జూన్ 5, ప్రభాతవార్త: ప్రజల నమ్మకాన్ని నిలుపుకుంటానని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి అన్నారు. కడప నగరంలోని పుత్తా ఎస్టేట్‌లో గల తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, లోకేష్‌పై నమ్మకంతో ప్రతిపక్షమే లేని మెజార్టీని ప్రజలు కూటమికి ఇచ్చారన్నారు. 2019లో వైసీపీ ఇచ్చిన హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు భావించారన్నారు. అభివృద్ధి విషయంగా కలిసి పని చేస్తామని అందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వైసీపీ నేతల అవినీతిని బయటకు తీస్తామన్నారు. కమలాపురం ప్రజల చిరకాల వాంఛగా ఉంటున్న రైల్వే బ్రిడ్జిని రాబోయే రోజుల్లో టీడీపీ ప్రభుత్వంలో పూర్తి చేస్తామన్నారు. తమ గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని ఆయన వివరించారు.




# అవినాష్‌కు చెక్ పెట్టి జైలుకు పంపిస్తా

- జగన్ను అసెంబ్లీలో నిలదీస్తాను
- జిల్లాలో వైఎస్ హవా తగ్గింది
- వివేకా హత్యలో అసలు జంట బయటకు వస్తుంది
- నైతిక విజయం భూపేష్‌దే- ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

3 లో



# అందరి అభిష్టం మేరకు నడుచుకుంటా

## అభివృద్ధి ప్రథంలో కోడూరు నియోజకవర్గాన్ని పరుగులు తీయిస్తా: నియోజకవర్గ కింగ్ మేకర్ ముక్కారూపానందరెడ్డి

రైల్వే కోడూరు జూన్ 5 ప్రభాతవార్త..
రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు అభిష్టం మేరకు నడుచుకుంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి ప్రథంలో నడిపిస్తానని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ కింగ్ మేకర్ ముక్కరూపానంద రెడ్డి అన్నారు. బుధవారం నిన్నటి దినం తమ ఉమ్మడి అభ్యర్థి మంచి మెజార్టీతో రైల్వేకోడూరు నియోజకవర్గ పూర్వ వైభవాన్ని సృష్టించారని, ముఖ్యంగా ఐదు మండలాల ప్రజల నాయకుల రుణం మరువు రానిదని వారు చూపించిన, ఆప్యాయత సర్వదా రుణపడి ఉంటామని రూపానంద రెడ్డి అన్నారు. అనతి కాలంలోనే రైల్వేకోడూరు నియోజకవర్గ బాధ్యతలు చేపట్టి తమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నిరంతరం రైల్వే కోడూరు నియోజకవర్గానికి పనిచేస్తానని అన్నారు. అదేవిధంగా రానున్న రోజులలో ప్రతిపక్షానికి చోటే లేకుండా నియోజకవర్గ ప్రజలను ఆరాధిస్తానని అన్నారు. ఉమ్మడి అభ్యర్థిగా ఎన్నిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు అంకిత భావంగా అభ్యర్థిని గెలిపించుకున్నామని అందుకు నియోజకవర్గ ముఖ్య నాయకులతో రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. గత ప్రభుత్వం నియోజకవర్గాన్ని అభివృద్ధి ప్రథంలో నడిపించలేక, ముఖ్యంగా అప్పటి శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో లేకుండా అభివృద్ధిని కుంటు పరిచారని అదే కోవలో ఓటమిపాలైన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం అలాకాకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసమే తమ ఉమ్మడి అభ్యర్థి పనిచేస్తారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ప్రతి పల్లెలోనూ ఉన్న సమస్యలను వెలికి తీసి సాధ్యమైనంత వరకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని అన్నారు. చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పార్టీ సేవలను కొనసాగిస్తామని అన్నారు. నియోజకవర్గాన్ని గాడిన పెట్టి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను పట్టుకొమ్మలుగా తయారు చేసి చంద్రబాబు నాయుడుకి అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. అదేవిధంగా మూడు నెలల్లో ఉమ్మడి అభ్యర్థి నిలబెట్టి విజయమే లక్ష్యంగా పనిచేసి గెలుపులో విజయ బావుట ఎగరవేసామని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏమిచ్చి రుణం తీర్చుకోవాలో తనకు తెలుసునని ఆయన విలేకరులతో పేర్కొన్నారు.



# అవినాష్‌కు చెక్ పెట్టి జైలుకు పంపిస్తా

## - జగన్ను అసెంబ్లీలో నిలదీస్తాను- జిల్లాలో వైఎస్ హవా తగ్గింది
## - వివేకా హత్యలో అసలు జంట బయటకు వస్తుంది
## - నైతిక విజయం భూపేష్‌దే- ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

జమ్మలమడుగు, జూన్ 5, ప్రభాతవార్త: రానున్న రోజుల్లో వైఎస్ అవినాష్‌రెడ్డికి చెక్ పెట్టి జైలుకు పంపించి భూపేష్‌రెడ్డిని ఎంపీగా గెలిపిస్తానని జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మొదటి సారిగా జమ్మలమడుగు పట్టణానికి రావడంతో కార్యకర్తలు ఆదినారాయణరెడ్డికి భూపేష్‌సుబ్బరామిరెడ్డికి భారీ ఎత్తున స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో 15 సంవత్సరాల పాటు జమ్మలమడుగు ప్రజలకు మంచి చేశాను కాబట్టే తిరిగి నన్ను 4వ సారి ఎన్నుకోవడం జరిగిందన్నారు. నా గెలుపుకు ప్రధాన కారణం టీడీపీ, జనసేన అన్నారు. నియోజకవర్గంలో దాదాపు 18వేల ఓట్లతో గెలిపించడం వలన కార్యకర్తలకు నాయకులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. జగన్ చేసిన మోసాలను అసెంబ్లీలో నిలదీస్తానన్నారు. కడప జిల్లాలో వైఎస్ కుటుంబం హవా తగ్గిందన్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్‌రెడ్డినే కాకుండా అసలు జంట (జగన్, భారతిని ఉద్దేశించి) బయటకు వస్తుందని మరో సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా భారతిరెడ్డి రాజ్యాంగం అమలైందన్నారు. గండికోట నిర్వాసితులను మోసం చేశారన్నారు. పరిశ్రమ మోసాలను బయటకు తీయాల్సిన పరిస్థితి ఉందన్నారు.



జగన్‌ను అసెంబ్లీలో నిలదీసి వైసీపీని తుంగలో తొక్కేసానతనన్నారు. కడప పార్లమెంటు అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఓటమికి ప్రధాన కారణం షర్మిల అన్నారు. ఆమె పులివెందులలో ఓట్లు చీల్చలేకపోయిందన్నారు. నైతికంగా భూపేష్ సుబ్బరామిరెడ్డి గెలవడం జరిగిందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. 10 రోజుల్లో నీటి, 20 రోజుల్లో కరెంటు సమస్యలు పరిష్కరిస్తామన్నారు. రైతుల పాస్ పుస్తకాలపై జగన్ ఫొటోలను తొలగిస్తామన్నారు. అనంతరం భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నైతిక విజయం మాదే అన్నారు. ఇది జిల్లా ప్రజల గెలుపు అన్నారు. టీడీపీ బీజేపీ, జనసేన పార్టీల నాయకులందరికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఏడు నియోజకవర్గాలలో క్యాడర్‌ను బలోపేతం చేస్తానన్నారు. కడపలో వారానికి 4 రోజులు ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. స్థానికసంస్థలలో మెరుగైన ఫలితాల కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఆర్యదర్శి జంబాపురం రమణారెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పెరిగిన ఓటింగ్‌శాతం
## నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్



మదనపల్లె, జూన్ 5 ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఓటింగ్‌శాతం పెరిగిందని మదనపల్లె నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల ఫలితాలు అహంకారానికి చెంప పెట్టుగా చెప్పవచ్చునన్నారు. అటు కేంద్రంలో కాని, ఇటు రాష్ట్రంలో కాని నియంత్రత్వ పోకడ పాలనకు ప్రజలు ఓటుతో బుద్ది చెప్పారన్నారు. కేంద్రంలో కూడా ఇండియా కూటమి గెలుపు అంచుల వరకు వెళ్ళిందన్నారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఓటింగ్‌శాతం గణనీయంగా పెరిగిందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే మదనపల్లెను జిల్లా చేస్తామని వారు చెప్పడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన షాజహాన్‌బాషా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఎస్‌కె.బాషా, మీనా కుమారి, సమీరుద్దీన్, మహబూబ్‌ఫీర్, ఈశ్వరమ్మ, శరత్‌కుమార్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే కాలుష్యం నియంత్రణ
## కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి




మదనపల్లె, జూన్ 5 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణతోనే కాలుష్యాన్ని పూర్తిగా నివారించవచ్చునని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా బుధవారం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకొన్నప్పుడే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. చెట్లను సంరక్షించడం, నీటిని సంరక్షించడం లాంటి పనులు చేపట్టాలన్నారు. ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై.అరుణ్‌కుమార్‌రెడ్డి, హెచ్ఒడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇది ప్రజా విజయం..

## - తెలుగుదేశం పార్టీ రాష్ట్రష ఉపాధ్యక్షులు-వి.ఎస్.అమీర్‌బాబు



కడప వైద్యవిభాగం, జూన్ 5, ప్రభాతవార్త: తన వ్యక్తిగత కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజలు విసిగి వేశారిపోయి ఈ రాష్ట్రానికి రాజధాని రావాలని, పోలవరాన్ని నిర్మించాలని అంతేకాకుండా నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచినందుకు ప్రతి విషయంలోనూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఏపీలో తిరుగులేని సమర సేనాపతి నారా చంద్రబాబునాయుడును ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ కలిసి మళ్లీ తిరిగి సీఎంగా చేసినందుకు అలాగే తెదేపా సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించినందుకు ముఖ్యంగా కడప జిల్లాలోని తెదేపా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రతి ఒక్క తెదేపా కుటుంబ సభ్యులకు, కార్యకర్తలకు, తెదేపా నాయకులుకు, అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, ఎన్నారై కువైట్ తెదేపా వైస్ ప్రెసిడెంట్ రహమతుల్లా, తెలుగు యువత నగర మాజీ అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్మలపాటి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డికి అభినందనల వెల్లువ



కలికిరి, జూన్ 5, ప్రభాతవార్త: పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి పీలేరు నియోజకవర్గం నుంచే కాకుండా అన్నమయ్య, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మండలాల నుంచి అధిక సంఖ్యలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు అధిక సంఖ్యలో బుధవారం ఎమ్మెల్యే స్వగృహమైన నగరి పల్లికి చేరుకొని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డిని దుశ్శాలువాలతో పూలమాలలు వేసి బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పీలేరు నియోజకవర్గం ప్రజలు 25వేల మెజార్టీతో కిశోర్‌కుమార్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన తండ్రి నల్లారి అమర్‌నాథ్‌రెడ్డి రాజకీయాల్లో ఉన్నప్పటి నుంచి పీలేరు నియోజకవర్గం ప్రజలు తమ కుటుంబాన్ని ఆదరిస్తూ రాజకీయాల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తూ వచ్చారన్నారు. తనను 25వేల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పీలేరు నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం తాను రుణపడి ఉంటానని ఎమ్మెల్యేగా ఓ సేవకుడిగా ప్రజలకు సేవలందిస్తానని కిశోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు నల్లారి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ తాము ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు. ప్రజాసేవే ధ్యేయంగా తన తండ్రి కిశోర్‌కుమార్‌రెడ్డి, తన కుటుంబం సేవ చేస్తామని అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డిని కలిసిని వెలుగు ఏపీఎం దేవసేన

కలికిరి, జూన్ 5, ప్రభాతవార్త: పీలేరు నియోజకవర్గం నూతన ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని బుధవారం నగిరిపల్లెలోని ఎమ్మెల్యే స్వగృహంలో ప్రభుత్వ ఉద్యోగులు అధిక సంఖ్యలో నగిరిపల్లెకు చేరుకొని ఎమ్మెల్యేకి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం దేవసేన, వెలుగు సీసీలు మల్లికార్జున, ఆంజనేయులు, పలువురు సంఘ మిత్రలు కిశోర్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## తంబళ్లపల్లెలో అంబరాన్నంటిన కూటమి సంబరాలు

తంబళ్లపల్లె, జూన్ 5, ప్రభాతవార్త: రాష్ట్రంలో తెదేపా కూటమి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రికార్డు మెజార్టీ సాధించడంతో తంబళ్లపల్లెలో బుధవారం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఎన్టీఆర్ అమర్ రహే, కాబోయే సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వాలు వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు. పెద్దఎత్తున బాణాసంచా పేల్చారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్రానికి శనిలా దాపురించిన వైకాపా ప్రభుత్వం మట్టి కరిసిందని, రాబోయే కూటమి పాలనలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారి ప్రజలు స్వేచ్ఛ వాయువులతో జీవించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోపిదిన్నె ఉత్తమారెడ్డి, బీసీ నాయకుడు చంద్ర, రామ్మోహన్‌రెడ్డి, భాస్కర్, జగదీష్, సుధాకర్‌రెడ్డి, గుండ్లపల్లి కాలా నారాయణ, కోసువారిపల్లె హరి, ముద్దలదొడ్డి మదన్‌మోహన్‌రెడ్డి, అప్పిరెడ్డి రామచంద్ర, గట్టుమీద శంకర్‌రెడ్డి, కోటకొండ బీసీ రెడ్డప్ప, చలపతి నాయుడు, బేరి శ్రీనివాసులు, జయరాంరెడ్డి, సోమశేఖర్, నరసింహులు, మ్యూజికల్ శివ, వందలాది మంది టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ట్యాంపరింగ్ కారనంగానే ఓటమి..

## - మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



కడప కార్పొరేషన్, జూన్ 5, ప్రభాతవార్త: మాజీ సీఎం చంద్రబాబునాయుడు వ్యవస్థలను మ్యానేజ్ చేశారని, ఈవీఎంలను ట్యాంపరింగ్ చేశారని అనుమానంగా ఉందని కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఆరోపించారు. తప్పకుండా కోర్టును ఆశ్రయిస్తామని కూడా చెప్పారు. ట్యాంపరింగ్ కారణంగా ప్రజల్లో ఆదరణ ఉన్న వైసీపీ ఓడిపోయిందని బాధను వ్యక్తం చేశారు. బుధవారం కడప వైకాపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగపూర్‌లో కూర్చొని చంద్రబాబునాయుడు ట్యాంపరింగ్ చేశారా అనేది తేలాల్సి ఉందని ఆరోపించారు. ఫిజికల్‌గా కాకుండా బార్‌కోడ్‌తో ట్యాంపరింగ్ చేశారనే అనుమానం ఉందని ఆరోపించారు. రాష్ట్రానికి మేలు జరగాలంటే జగన్‌కే సాధ్యమని చెప్పారు. కమలాపురం నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు భాస్కర్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, పిట్టు బాలయ్య, పులి సునీల్, నిత్య, కమలాపురం నియోజకవర్గం వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వెల్లటూరులో టీడీపీ నాయకుల సంబరాలు



పెండ్లిమర్రి, జూన్ 5, ప్రభాతవార్త: పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామంలో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో టీడీపీ కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి గెలుపొందిన సందర్భంగా వెల్లటూరులో టీడీపీ నాయకులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వెల్లటూరులో టీడీపీ నాయకులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి మాట్లాడుతూ పెల్లి మేడి మండలంలో అధిక మెజార్టీ రావడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాగా కష్టపడాలని మంచి ఫలితాలు ఇచ్చారని ప్రజలకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డికి
## శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు




కమలాపురం, జూన్ 5, ప్రభాతవార్త: కమలాపురం ఎమ్మెల్యేగా పుత్తా చైతన్యరెడ్డి ఎన్నికైన సందర్భంగా బుధవారం కమలాపురంలోని ఆయన కార్యాలయం వద్ద అభిమానుల తాకిడి ఎక్కువైంది. ఈ సందర్భంగా ఆయనతో పొటోలు దిగేందుకు శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు పోటీ పడ్డారు. ఆయన తండ్రి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డిని, యువ నాయకుడు లక్ష్మిరెడ్డిలకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి మాట్లాడుతూ ఈ విజయం సాధించడం పట్ల సంతోషంగా ఉందన్నారు. తన గెలుపునకు కృషి చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కమలాపురం నియోజకవర్గం అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలో యువ నాయకుడు లోకేష్ బాబు అండదండలతో తన వంతు పాత్రను ఏపీ శాసనసభలో గళం విప్పి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు.

## వాసవి మాతకు వైభవంగా ప్రత్యేక పూజలు



బద్వేలు అర్బన్, జూన్ 5 ,(ప్రభాతవార్త) : పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి బుధవారంఆర్యవైశ్యవర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ మరియు కమిటిసభ్యుల ఆధ్వర్యంలో వాసవిమాత అమ్మవారికి ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు.సాయంత్రం ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, మాజీ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి ,సెక్రటరీ గంగిశెట్టి ధనలక్ష్మిల ఆధ్వర్యంలో వాసవిమాత అమ్మవారికి ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమాన్నివైభవంగా నిర్వహించారు. ప్రత్యేక ఒడిబియ్యం వల్లింపు ఉభయదాతలుగా పబ్బతి సత్యనారాయణ వీరిసతీమణి శ్రీదేవి, పబ్బతి హజరత్ సతీమణి సుధామణి, పబ్బతి చంద్రశేఖర్ సతీమణి లక్ష్మిదేవి, సముద్రాలసత్యనారాయణ సతీమణి సత్యవతి, సొల్లేటి మధుసూధనరావు సతీమణి సుధారాణిల కుటుంబ సభ్యులకుఅమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో పబ్బతి సాయి సుదీప్తి, నమిత, లోహిత, కొల్లూరు పబ్బతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మను కలిసిన టీడీపీ నాయకులు

బద్వేలు అర్బన్, జూన్ 5 ,(ప్రభాతవార్త) : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడంతోబద్వేలు ప్రాంతంలో పలువురు టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్‌రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా విజయమ్మ, రితేష్‌లు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, మీ అభిమానాన్ని ఎన్నటికీ మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బద్వేలు ఇన్‌చార్జి గుర్రంపాటి వెంగల్‌రెడ్డి, రూపరాంపేట శివాలయం మాజీ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ శివశంకర్‌రెడ్డి, కంభం శివారెడ్డి, రామసుబ్బారెడ్డి, ప్రభాకర్,గంగిరెడ్డి,జయసుబ్బారెడ్డి తో పాటు పలువురు ఉన్నారు.



## కొటాలలో కూటమి విజయోత్సవం

తంబళ్లపల్లె, జూన్ 5, ప్రభాతవార్త: రాష్ట్రంలో తెదేపా కూటమి రాష్ట్ర చరిత్రలో లేని విధంగా అవినీతి, అరాచక, దౌర్జన్యాల వైకాపాను చిత్తు చిత్తుగా ఓడించడం ఇది ప్రజా విజయమని రాజంపేట పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షుడు కొటాల శివకుమార్ కొనియాడారు. బుధవారం తంబళ్లపల్లె మండలంలోని మారుమూల కొటాల పంచాయతీలో కూటమి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి స్వర్ణాంధ్ర సృష్టికర్త కాబోయే సీఎం చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ నాయకత్వాలు వర్ధిల్లాలి నినాదాలతో కొటాల దద్దరిల్లింది. తంబళ్లపల్లె నియోజకవర్గంలో సైతం భారీ ఎత్తున కూటమికి ప్రజలు ఓట్లు వేశారని అయితే అనివార్య కారణాల వలన స్వల్ప మెజార్టీతో జయచంద్రారెడ్డి ఓడిపోవడం బాధాకరమని భవిష్యత్తులో ఆయన తెదేపాకు నియోజకవర్గంలో పూర్వవైభవం తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజయోత్సవ సంబరాలలో తెదేపా, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



## చంద్రబాబును కలసిన రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు



మదనపల్లె, జూన్ 5 ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా గెలుపొంది ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోయే నారా చంద్రబాబునాయుడును రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు బుధవారం విజయవాడలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు నారా లోకేష్‌కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల ఫలితాల్లో భారీ విజయం సాధించిన ఎమ్మెల్యే అభ్యర్థులందరికి అభినందనలు తెలిపారు.

## మొక్కుబడులు తీర్చుకున్న తెలుగు తమ్ముళ్లుఆంజనేయ స్వామి
## గుడిలో 101 టెంకాయలు కొట్టిన టిడిపి నాయకులు



వీరబల్లి,జూన్05, ప్రభాతవార్త : మండల కేంద్రం సమీపంలో ఉన్న ఈడిగపల్లెలో బుధవారం తెలుగుదేశం పార్టీ విజయోత్సవం సందర్భంగా గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామిఆలయంలో తెలుగు తమ్ముళ్ల గౌని రామంజనేయులు, మరియు టిడిపి కార్యకర్తలు 101 టెంకాయలు కొట్టి మెక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల టిడిపి నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఆయన కూడా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల తీర్పుతో నిజమైన నాయకుడిని రాష్ట్రానికి ఎన్నుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. రాబోయో తరాల వారికి ఆయన ఆదర్శంగా నిలచి రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకుంటారని చెప్పారు. ఆయన ప్రవేశపెట్టిన మేనిఫెస్టులోని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందిస్తారన్నారు. నిజమైన నాయకుడికి ఎప్పుడూ విజయాలు వరిస్తాయన్నారు. ప్రజల సొమ్మును దోచుకొని దాచుకునే వారికి ఎప్పుడూ అపజయాలే అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తుమ్మల రమేష్, గౌని భాస్కర్, హరి, శ్రీను, రామచంద్ర, ధర్మ, జయచంద్రారెడ్డి, టిడిసి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నీట్‌లో మెరిసిన ఆణిముత్యం బి.నేహారెడ్డి


BANDAPALLI NEHA REDDY

రామాపురం, జూన్ 5, ప్రభాతవార్త: నీట్ యూజీ(ఎంబీబీఎస్)2024 ఫలితాలలో మండలంలోని నల్లగుట్టపల్లి గ్రామం కస్పాకు చెందిన బండపల్లి మేఘన మధుసూదన్‌రెడ్డిల కుమార్తె బండపల్లి నేహారెడ్డి నీట్ పరీక్షలో 670 మార్కులు సాధించి ఆలిండియా ఈడబ్ల్యూఎస్ కోటాలో 1651వ ర్యాంక్ సాధించింది. కృషి, పట్టుదలతో విజయవాడలోని శ్రీగోస్ లైట్స్ కాలేజీలో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొని 670 మార్కులు సాధించి తల్లిదండ్రులకు కోచింగ్ తతీసుకున్న ఉపాధ్యాయ బృందానికి సంతోషాన్ని నింపింది. సంవత్సంర జరిగే ఆల్ ఇండియా కౌన్సిలింగ్ కోటాలో (ఎయిమ్స్ కాలేజీల్లో) సీట్ సంపాదిస్తానని బండపల్లి నేహారెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేసింది.

## దేశ చరిత్రలో ఇంత పెద్ద మెజార్టీ ఇవ్వడం ఆశ్చర్యం
## - మాజీ ఎమ్మెల్సీ టీడీపీ నేత సి.రామచంద్రయ్య

కడప వైద్యవిభాగం, జూన్ 5, ప్రభాతవార్త: దేశ చరిత్రలో ఇంత పెద్ద మెజార్టీ ఇవ్వడం ఆశ్చర్యకరమని మాజీ ఎమ్మెల్సీ టీడీపీ నేత సి.రామచంద్రయ్య అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ పాలనలో విచ్చలవిడిగా దోపిడీ చేశారని మైనింగ్ వ్యవస్థను బ్రష్టు పట్టించారని పేర్కొన్నారు. ఇప్పుడు ఆయన ప్రజలపై నిందలు వేయడం సరికాదని హితవు పలికారు. ఐదేళ్ల ఆయన ప్రజలను ఏడిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నా తప్పులు క్షమించమని కోరకుండా ప్రజలను తప్పు బట్టి మరింత తప్పు చేస్తున్నాడన్నారు.



## పర్యావరణ - పరిరక్షణ మనందరి బాధ్యత




బద్వేలు లీగల్, జూన్ 05 ప్రభాతవార్త : మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, బద్వేలు వారి అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవమును పురస్కరించుకొని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.గాయత్రి అధ్యక్షతన బుధవారం మండల లీగల్ సర్వీస్ అథారిటీ మరియు బద్వేలు బార్ అసోసియేషన్ మరియు అటవీ సిబ్బంది మొదలగు వారు మొక్కలు నాటే కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యావరణ విశిష్టతను దృష్టిలో వుంచుకొని 1972వ సంవత్సరములో ప్రతి సంవత్సరము జూన్ నెల 5వ తేదీన అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవమును ప్రారంభించి మానవాళిని ఆహ్వానించిందని, పర్యావరణం అంటే అర్థం భూమి, నీరు, గాలి, చెట్లు, జీవ జంతు జాతుల రూపంలో మన చుట్టూ వున్న ప్రకృతి అని, ఇది మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత ఆవశ్యకతమని, భారతీయ మహర్షులు మన పర్యావరణాన్ని రెండు రకాలుగా అభివర్ణించారని, అందులో 1) మన చుట్టూ వున్న బాహ్య పర్యావరణం, 2) అంతర్గత పర్యావరణం, ఈ రెండింటి మధ్య గల సంబంధాన్ని అర్థం చేసుకోవాలని, పర్యావరణంలో జీవనానికి హాని కలిగించే భౌతిక, రసాయనిక జీవ సంబంధమైన పదార్థాలు అవసరానికి మించిన పరిమాణంలో ప్రోగయ్యాయని, ఈ కారణంగా ప్రతి చోటా వీటి సాంద్రత పెరిగి పర్యావరణంలో అసమతుల్యత ఏర్పడి కాలుష్యం వాటిల్లి పర్యావరణానికి నష్టం వాటిల్లుతోందని, భారత దేశంలో పర్యావరణ పరిరక్షణకు చరిత్ర ప్రాచీనమైనదని, హరప్పా నాగరికత సంస్కృతి పర్యావరణ హితమైనదిగాను వుందని వైదిక సంస్కృతి పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్దేశింపబడిందని 1972వ సంవత్సరములో జరిగిన స్టాక్ హోం సమ్మేళనం కారణంగా భారత దేశం పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించి 1976 లో జరిగిన రాజ్యాంగ సవరణలలో అధికరణం 48ఎ, 51ఎ లను జోడించారని, వీటి ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకు, వాటిలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టాలని, పౌరులు పర్యావరణ పరిరక్షణతో పాటు అభివృద్ధికి తోడ్పడుతూ వన్య జీవుల పట్ల సానుభూతిని కలిగి వుండాలని ప్రజలందరూ స్వచ్ఛందంగా పర్యావరణ పరిరక్షణకై ప్రతినిధులుగా మారి జల, వాయు, భూ కాలుష్యాన్ని ఎదుర్కొనడానికి పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించాలని, ఎప్పటికప్పుడు కాలువలు, చెరువులు, నదులను శుభ్రపరుస్తూ వాటిని కాపాడుకొని మానవాళి మనుగడకు ప్రతి ఒక్కరూ తమ విధిగా పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మండల లీగల్ సర్వీస్ అథారిటీ అధీకృత అధికారులు, సభ్యులు, బద్వేలు బార్ అసోషియేషన్ న్యాయవాదులు, అటవీ సిబ్బంది మొదలగువారు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## నీతిమార్గం ఖ్యాతికి మూలం



ప్రొద్దుటూరు, జూన్ 05, ప్రభాతవార్త: స్థానిక రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లోబుధవారం 26మంది విద్యార్థులు హాజరైనట్లు గ్రంథాలయ శాఖ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్ తెలిపారు. ఈ సందర్భంగా విశ్రాంత వైమానిక దళ అసిస్టెంట్ ఇంజనీర్‌వెంకటకొండయ్య, ఉపాధ్యాయురాలు యస్.నిర్మలజ్యోతి విద్యార్థులతో మాట్లాడుతూ చెట్లు, నదులు, గోవులు ఇతరులకు మేలు చేస్తున్నాయని అదేమార్గంలో మనం అందరికిమేలు చేయాలన్నారు. విద్యనేర్వాలి విద్యావంతులు కావాలి విద్యావంతుడే రాజు కన్న మిన్న అపకారికైన ఉపకారం చేయాలని అదే మన సంప్రదాయమని పరోపకారియేఈ భువిలో ఉత్తముడని ఇదే నీతిమార్గం అని విద్యార్థులకు బోధించారు. అనంతరం విద్యార్థులకు ఖోఖో ఆట శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ సిబ్బంది రెహ్మాన్‌ఖాన్, సారమ్మలు పాల్గొన్నారు.

## శివాలయంలో ఘణంగా మాస శివరాత్రి



ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 05, ప్రభాతవార్త: పట్టణ నడిబొడ్డున ఉన్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం మాస శివరాత్రి మహా పర్వదినం సంధర్భంగాతెల్లవారుజామున నుండి స్వామి వారికి రుద్ర అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, ఉదయం ఆరు గంటలకు గణపతి నవగ్రహ రుద్ర హోమములు, తదనంతరంసాయంత్రం స్వామి వారికి అమ్మవార్లకు అర్జిత కళ్యాణ కార్యక్రమములు ఈఓ అండ్ అసిస్టెంట్ కమీషనర్ శంకర్‌బాలాజి,ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## శివాలయంలో నేడు
## అమావాస్య సంధర్భంగా ప్రత్యేక పూజలు

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 05, ప్రభాతవార్త: అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం నందు నేడు అమావాస్య సంధర్భంగా స్వామి వారికి ప్రదోష కాల సమయంలో పంచామృతానావిధ సుగంధ ద్రవ్య రుద్రాభిషేక సహితముగా స్వామివారికి సహస్రనామ భస్మార్చన భస్మహారతి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహిస్తున్నామని ఆలయ ఈఓ అండ్‌సహాయ కమీషనర్ శంకర్‌బాలాజి, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. కావున భక్తాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని సూచించారు.

## శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో
## జనసేన కార్యాలయంలో సంబరాలు



రాజంపేట అర్బన్,జూన్ 4 ప్రభాతవార్త

రాజంపేట కార్యాలయంలో పార్టీ పార్లమెంట్ సమన్వయ కర్త ఎల్లటూరి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూటమి విజయం సాధించడంతో బుధవారం సంబరాలు నిర్వహించారు. శ్రీనివాసరాజు ఆధ్వర్యంలోసంబరాలు జరుపుకున్న జనసేన శ్రేణులు. సార్వత్రిక ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ లో జనసేన పోటీ చేసిన 21 అసెంబ్లీ ,2 పార్లమెంటు స్థానాలు క్లీన్ స్వీప్ చేసిన సందర్భంగా జనసేన పార్టీ ,తెలుగుదేశం, బిజెపి నాయకులు కార్యకర్తల మధ్య కేక్ కటింగ్ చేసి మిటాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ ఎన్నికలలో గెలిచిన జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్,20మంది అసెంబ్లీ అభ్యర్థులకు, ఇద్దరు పార్లమెంట్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పీటీసీ యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, గాజుల కులాయప్ప, నారదాసు రామచంద్ర, పత్తి నారాయణ ,మౌలా, భీమినేని రమేష్, కోలాటం హరికృష్ణ ,ముత్యాల చలపతి, మన్నేరు వెంకటసుబ్బయ్య, కోలాటం నరసింహ, ఏనుగుల మల్లీ, బండ్ల నాగరాజు, పూల మురళి ,మల్లికార్జున, హరీష్ ,కంబయ్య గారి బాలు కాసారపు నాని ,కంబాయి గారి పవన్, ప్రతాప్ ,ఆకాష్, వంశి ,శివ ,శివాజీ, మణి, గణేష్ ,హరి ,మురళి, అహ్మద్ ,ఈశ్వర్ ,అంజి ,సుబ్బరాయుడు, సాయి ,శ్యామ్, శేఖర్ ,బాలకృష్ణ, కిషోర్ ,శ్రీనివాసులు, మహేష్, వెంకటసుబ్బయ్య ,రాజా చారి తదితరులు పాల్గొన్నారు.

## "మలేరియా వ్యతిరక మాసోత్సవము "

జాతీయ కీటక జనిత వ్యాధులపై నియంత్రణ, మరియూ,
ఫ్రై డే డ్రై డే, కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన
ఎస్ . బ్రాహ్మజీ సబ్ - యూనిట్ యూనిట్ అధికారి

బద్వేల్,

బద్వేల్ మున్సిపాలిటీ సురేంద్ర నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధి లోని విద్యానగర్ వార్డు సచివాలయం నందు మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు నిర్వహించడం జరిగింది. జాతీయ కీటక జనిత వ్యాధులపై వైద్య సిబ్బంది కి ఆశా కార్యకర్తలకు మరియూ గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్నిఎస్ బ్రహ్మజీ మలేరియా సబ్ యూనిట్ అధికారి బద్వేల్, మరియు హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెంగయ్య నిర్వహించడం జరిగింది. అంటువ్యాధులు,వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్ర త, దోమలార్వా నియంత్రణ, ఈ కార్యక్రమం లొ మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చి కెన్ గున్యా , మెదడువాపు, మొదలగు వ్యాదుల పై ప్రజలకు అవగాహన కల్పించారు.,ప్రజలు దోమల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, దోమ కాటునుండి రక్షించు కోవడం కోసం దోమ తెరలు వాడాలని ఇంటి పరిసరాలు మరియూ ఇంటి బయట డ్రైనేజీ కాలువలు పరిశుభ్రము గా పెట్టుకోవాలని, నీరు నిల్వ లేకుండా ఎప్పటి కప్పుడు పారె విధముగా ఏర్పాటు చేసుకోవాలని, చెత్త చేదారాలను డ్రైనేజి కాలువల్లో వేయరాదనీ,మలేరియా సబ్ యూనిట్ అధికారి బ్రాహ్మజీ, హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెంగయ్య ఆరోగ్య విద్యద్వారా ప్రజలకు తెలిపారు. . ఈ కార్యక్రమం కు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసులు,హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య, ఆప్తమాలజిస్ట్ ఆఫీసర్ సి.ఉసేనయ్య, ఏఎన్ఎమ్, ఆశా కార్యకర్త లు ప్రజలు పాల్గొనడ మైంది.



## కూటమి ప్రభుత్వానికి అభినందనలు



బద్వేలు, జూన్ 5 (ప్రభాతవార్త) : ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో ఘన విజయం సాధించిఏర్పడబోయే నూతన ఎన్‌డీఏ ప్రభుత్వానికి డెమోక్రటిక్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు రవిశంకర్ ఒక ప్రకటనలోఅభినందనలు తెలిపారు. ఈ ఎన్నికలు ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల అత్మాభిమానానికి ప్రతీక అని ఆయన ఈసందర్భంగా తెలిపారు. నూతనంగా ఏర్పడబోయే కూటమి ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి కొరకైతక్షణమే జీవో నెం.117ను రద్దు చేయడంతో పాటు మెగగా డీఎస్సీని ప్రకటించాలని కోరారు. అంతేగాక ఇంగ్లీషు మీడియంతో పాటు సమాంతరంగా మాతృభాషలో విద్యాబోధన కొన సాగించే విధంగా విధాన నిర్ణయంచేయాలని,సీపీఎస్ రద్దు చేస్తూ తక్షణమే పీఆర్‌సీని ప్రకటించి ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆత్మాభిమానానికి గౌరవంఇవ్వాలని తెలిపారు. అంతేగాక 1 నుంచి5వ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలను ఒకేచోట ఉంచడంతోపాటు 6నుంచి10 వ తరగతి వరకు ఉన్నత పాఠశాలలో ఉండాలని తెలిపారు.ఉపాధ్యాయులు కేవలం విద్యార్థుల చదువుకుమాత్రమే పరిమితం చేసి అనవసర కార్యక్రమాలు మరియు యాప్స్ నుంచి దూరం చేయాలని కోరారు.కొత్తవిద్యా సంలో ప్రభుత్వం విద్యారంగ పరిరక్షణకు పూనుకోవాలని కోరారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు అన్నివర్గాల ప్రజలకు నూతన ప్రభుత్వంతో మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు.

## నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నాం



బద్వేలు, జూన్ 5 (ప్రభాతవార్త) : మంగళవారం వచ్చిన ఎన్నికల ఫలితాలకు సంబంధించి బద్వేలు నియోజకవర్గప్రజలు ఇచ్చిన తీర్పును తాము గౌరవిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ,బీజేపీ జిల్లా అధ్యక్షు లుశశిభూషణ్‌రెడ్డిలు పేర్కొన్నారు.బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూబద్వేలు కూటమి బీజేపీ అభ్యర్థి రోశన్నకు మరియు టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డిల కొరకు కష్టపడినప్రతి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులకు, కార్యకర్తలకు ,అభిమానులకు పేరు పేరునా ధన్యవాధాలు తెలిపారు. దేశంలో మరియు రాష్ట్రంలో ఏర్పడుతున్న ఎన్‌డీఏ ప్రభుత్వానికి నారా చంద్రబాబునాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ మరియు పురంధరేశ్వరిలతో పాటు కడపజిల్లాలో గెలిచిన వరదరాజులరెడ్డి, ఆదినారాయణరెడ్డి,పుట్టా సుధాకర్ యాదవ్, మాధవిరెడ్డి, పుత్తా చైతన్యారెడ్డిలకు అభినందనలు తెలిపారు. అలాగే నియోజకవర్గఅభివృద్ధికి కృషిచేయడంతోపాటు ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేత రితేష్‌రెడ్డి, ఎంఎల్ఏ అభ్యర్థి రోశన్న తదితరులు పాల్గొన్నారు.

## మండిపల్లి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మొక్కు తీర్చుకున్నమండిపల్లి అభిమానులు
## - ముఖ్య అతిథిగా పాల్గొన్న మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి



రాయచోటి, జూన్ 5, ప్రభాతవార్త: రాయచోటి తెదేపా ఎమ్మెల్యే అబ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి రాయచోటి శాసనసభ సభ్యులుగా ఎన్నిక కావడంతో ముందుగా అనుకున్నట్లు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి చెక్‌పోస్టు వద్ద ఉన్న శివాలయం వద్ద మండిపల్లి అభిమానులు రామచంద్ర, నరసింహానాయుడు, లడ్డు యాదవ్‌లు కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు పాల్గొన్నారు.

## తల్లి, తండ్రి, గురువు, దైవం ఆశీర్వాదాలు కోల్పోయిన జగన్
## కనుకనే ఘోర పరాజయం- ముకుంద స్వామి



కడప వైద్యవిభాగం, జూన్ 5, ప్రభాతవార్త: దైనా రంగంలో విజయం దక్కాలంటే ప్రతి వ్యక్తికి తల్లి, తండ్రి, గురువు, దైవం ఆశీర్వాదాలు అందినప్పుడే సాధ్యం కాగలదని ముకుంద స్వామి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ మేరకు ఇటీవల జరిగిన కౌంటింగ్‌లో వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్‌రెడ్డికి ఇటు ఆయన తల్లి ఆశీస్సులు లేవన్నారు. పైపెచ్చు తండ్రి లాంటి పిన తండ్రి స్వర్గీయ మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి కూడా అనూహ్యంగా మృతి చెందడంతో ఆయన మృతికి న్యాయం జరిపించలేకపోయారని కావునా పిన తండ్రి ఆశీస్సులు కూడా అందకపోగా విద్య బోధించిన గురువు ఆశీస్సులు కూడా లేకుండా పోయాయన్నారు. వీటన్నిటికీ తోడు ఆ భగవంతుడి ఆశీస్సులు కూడా అందకుండా పోవడంతో ఘోర ఓటమి చవిచూసినట్లు వెల్లడించారు. మోదీ కూడా ప్రధాని కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో రాష్ట్రంలో అన్ని రంగాల్లో ప్రగతి పథకంపైకి విడివిడిగా అడుగులు వేయనున్న ఆయన పేరు చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి చేయగలరని జోష్యం చెప్పారు.

## ధర్మమే గెలిచింది.. ధర్మమే నిజమైంది
## - లయన్ మిఠాయిగిరి మహ్మద్ ఖాసీం



కడప వైద్యవిభాగం, జూన్ 5, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల్లో ధర్మమే గెలిచిందని ప్రముఖ సీనియర్ సంఘ సేవకులు లయన్ మిఠాయిగిరి మొహమ్మద్ ఖాసీం అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నా 80 సంవత్సరాల అనుభవంలో నేను చెప్పేది ఒక్కటే ధర్మంతో జీవించండి, జీవించుదాము అదే ధర్మం మనందరిని కాపాడుతుందని కావునా ప్రతి ఒక్కరూ ధర్మం పాటిస్తూ తమ జీవితాలను అద్భుతమైన జీవితంలో తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ ధర్మం విజయం అని పాటించిన ప్రజలందరూ ఎవరికి హాని కలిగించరు. భూమి మీద పోయే చీమలకు కూడా హాని కలిగించమని తను భావిస్తున్నానని తెలిపారు. రాబోయే 5 సంవత్సరాలలో ప్రజలకు ఉత్తమ పాలన అందించి ప్రజలు హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయేలా ఎసేవలందించాలని ఆయన ఆకాంక్షించారు.

## రాజంపేట అయ్యప్ప ఆలయంలో
## ప్రతి సోమ, బుధవారం ప్రత్యేక పూజలు



రాజంపేట అర్బన్,జూన్ 5 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం జాతీయ రహదారిలోని మణికంఠ నగర్ లో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో ఇక ప్రతి ,సోమ బుధవారాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలుధర్మకర్తల మండలి నిర్ణయం తీసుకుంది. ఈమేరకు బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులే అయ్యప్ప విగ్రహానికి తమ స్వహస్తాలతో అభిషేకాలు చేయవచ్చని పాలప్రకాష్ , ఆలయ గురుస్వామి కొండా సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఆలయంలో అయ్యప్ప స్వామి మూలవిరాట్టుకు భక్తులు పూజా సామాగ్రి తీసుకొస్తే ఆలయ అర్చకుడు అభిషేకాలు చేస్తారన్నారు. రాజంపేట పరిసర ప్రాంత భక్తులు పుట్టినరోజున, మ్యారేజ్ డే లాంటి సందర్భాలలో స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసుకొని స్వామి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ప్రత్యేక పూజల కోసం 9440429280, 9440521375 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## సురేంద్రరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే మండిపల్లి



రామాపురం, జూన్ 5, ప్రభాతవార్త: మండలంలోని చిట్లూరు గ్రామానికి చెందిన గాలివీడుసురేంద్రరెడ్డిఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బుధవారం రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో సురేంద్రరెడ్డి పార్టీకి ఎనలేని సేవలు చేశారని దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో ఆయన గాయపడడం చాలా బాధాకరంగా ఉందని త్వరలో సురేందర్‌రెడ్డి కోలుకొని గ్రామంలో ప్రజలకు సేవ చేయాలని కోరారు. ఈయన వెంట దేవానందరెడ్డి, ఓబులేసు, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టోల్ ప్లాజా యాజమాన్యం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

ఖాజీపేట, జూన్ 05, ప్రభాతవార్త: వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా దుంపలగట్టు పాటిమీదపల్లె టోల్ ప్లాజా యాజమాన్యం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంమంగళవారం నాడు చేపట్టారు. ఈ సందర్భంగా టోల్ ప్లాజా చుట్టు ప్రక్కల సుమారు 100మొక్కలకు పైగా మొక్కలను నాటించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ హెడ్ మదన్‌మోహన్,ప్రాజెక్టు ఇంచార్జ్ అరుణ్‌రాజ్, టోల్‌ప్లాజా మేనేజర్ చిరంజీవి నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## లింగ వివక్షత నిర్మూలనపై అవగాహణ కార్యక్రమం

ఖాజీపేట, జూన్ 05, ప్రభాతవార్త: ఆడ మగ అనే తేడా లేకుండా సమానంగా పెంచాలని తల్లులను సమావేశపరిచి వారికి లింగ వివక్షతపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ అవగాహణకల్పించారు. దీనిలో భాగంగా కిశోర బాలికలకు రుతుక్రమ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతపైన క్షున్నంగా వివరించారు. ఖాజీపేట మండలం సుంకేసుల సెక్టార్, ముత్తులూరుపాడుసెక్టార్ బి.కొత్తపల్లి సచివాలయ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలోకిశోరబాలికలను సమావేశపరిచి వారికి అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్‌వైజర్స్ రమాదేవి, శ్రీదేవి, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

## పుట్టా సుధాకర్‌ను కలిసిన మండల నాయకులు



ఖాజీపేట, జూన్ 05, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మైదుకూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌ను ప్రొద్దుటూరులోని ఆయన నివాసంలో మంగళవారం నాడు నాగపట్నం రామసుబ్బయ్య, నాగపట్నంకు చెందిన శ్రీనివాసరాజు, మోహన్ రాజు, మండల అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, పుల్లయ్యనాయుడు,మరికొందరు మండల నాయకులు కలిసి పుట్టా సుధాకర్ యాదవ్‌ను ఘనంగా సత్కరించారు.

## మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు ఘన స్వాగతం



బ్రహ్మంగారిమఠం, జూన్ 5 (ప్రభాతవార్త) :

మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా గెలుపొందిన పుట్టా సుధాకర్ యాదవ్‌తొలిసరి పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠానికి రావడంతో ఆయనకు అభిమానులు, కార్యకర్తలు, ప్రజలుఘన స్వాగతం పలికారు. అనంతరం జగద్గురు వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పుట్టాకు మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తీర్థ ప్రసాదాలు అందజేయడంతో పాటు శాలువాతోసన్మానించి బ్రహ్మంగారి చిత్రపటాన్ని అందజేశారు. గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధితో పాటు సమస్యలుపరిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ముక్కా రూపానందరెడ్డిని కలిసిన క్షత్రియ నాయకులు.



రైల్వే కోడూరు జూన్ 5 ప్రభాత వార్త....

రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డిని ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను రైల్వే కోడూరుకు చెందిన క్షత్రియ నాయకులు కలిసి ఇరువురిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెచ్చే విధంగా తమ వంతు సహకారం అందిస్తామని వారు అన్నారు. ముఖ్యంగా మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో అధికార పార్టీ అభ్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించి ఉమ్మడి అభ్యర్థి అయిన అరవ శ్రీధర్ ను గెలిపించడం ముక్కా రూపానందరెడ్డి విశేష కృషి చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగారాజు రవి కుమార్ రాజు, సూరపు రాజు పల్లె మాజీ సర్పంచ్ సుబ్బరాజు, ఓబులవారిపల్లె మాజీ మండల అధ్యక్షులు గంగరాజు వెంకటేశ్వరరాజు, టిడిపి మాజీ అధ్యక్షులు పందేటి వెంకటరామరాజు ఇతర క్షత్రి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కూటమి విజయం చారిత్రాత్మకం
## చంద్రబాబుతోనే రాష్ట్రసర్వతోముఖాభివృద్ధి
## టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు




రాజంపేట అర్బన్,జూన్ 4 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ,జనసేన, భాజపా పార్టీల కూటమి విజయం చారిత్రాత్మకమని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.బుదవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ అధినేత్రి ఇందిరాగాంధీ అహంకారానికి ఆంధ్రుల ఆత్మగౌరవం అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని రాష్ట్రంలో ఎలాగైతే చారిత్రాత్మక విజయాన్ని అందించారో అదే బాటలో నేడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అహంకారపూరిత నియంత పరిపాలనకు చరమగీతం పాడుతూ నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ఎన్డీఏ కూటమి చారిత్రాత్మక విజయాన్ని అందుకుందని తెలియజేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో అహంకారపూరిత రాజకీయాలు మనుగడ సాగించలేవని అన్నారు.ఇందుకు నిదర్శనమే ఈ ఎన్నికల ఫలితాలనిఅన్నారు. జగన్మోహన్ రెడ్డి నిరంకుశ వాదం వలన అదుపుతప్పిన రాష్ట్ర పాలనను గాడిలో పెట్టి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తారన్నారు.

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రభావం ఈ ఎన్నికలలో ప్రధాన పాత్ర పోషించిందన్నారు.అదేవిధంగా రాజంపేట నియోజకవర్గంలో చోటుచేసుకున్న చిన్నచిన్న పొరపాటులను సరిదిద్దుకొని వచ్చే ఎన్నికలకు నియోజకవర్గాన్ని బలోపేతం చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కూటమి విజయానికి కృషిచేసిన తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

అంతకుముందు ఎన్డీఏ కూటమి విజయం పట్ల కార్యాలయం నందు జగన్ మోహన్ రాజు అధ్యక్షతన కేక్ కట్ చేసి అనంతరం మదనపల్లె పార్టీ అభ్యర్థి గెలుపు పట్ల నాయకుల సమన్వయంతో గెలుపులో కీలక పాత్ర పోషించిన చమర్తి జగన్ మోహన్ రాజు గారిని ఘనంగా సత్కరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు,అభిమానుల మధ్య సంబరాలు చేసుకున్నారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి అమ్మినేని అజయ్ కుమార్,సిద్ధవటం మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్,ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ నాయుడు,సిద్ధవటం యువ నాయకులు రాజా నాయుడు, మండల సీనియర్ నాయకులు జీ.వి సుబ్బరాజు,శవనవారిపల్లె సర్పంచ్ కోటయ్య ,మండల సీనియర్ నాయకులు జీ.వి సుబ్బరాజు,మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్. సతీష్ కుమార్ రాజు,టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధిని సింగన పరుశురాం నాయుడు, తెలుగు యువత పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు, ఒంటిమిట్ట హరినాథరెడ్డి ,శివారెడ్డి,సిద్ధవటం మండల బీసీ నాయకులు గాలి సుబ్బయ్య,కొల్లవారిపల్లె పవన్ కుమార్,సాయి, పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.